# మనం

## కృష్ణా / గుంటూరు
### ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

ఆదివారం | 22 | మార్చి | 2026 | పేజీలు: 8






## అన్నా క్యాంటీన్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



4 లో

# అన్నదాతలకు కలెక్టర్ భరోసా

**పంట నష్టానికి పరిహారం ద్వారా ప్రభుత్వం భరోసా**

**కొనుగోలు కేంద్రాల ద్వారా కూడా మద్దతుకు చర్యలు**

**జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన**





4 లో

-విజయవాడ, మనంబ్యూరో

అకాల వర్షాలు, గాలులు కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని.. జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం ద్వారా అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ భరోసా కల్పించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సందర్శించి నష్టం వాటిల్లిన పంటలను పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. గంపలగూడెం మండలంలోని తునికిపాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఇక్కడ దాదాపు 116 హెక్టార్లలో ఈ పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనావేసినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు.

## త్యాగానికి ప్రతీక-రంజాన్



ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. త్యాగం,కరుణ,ప్రేమ,దయ,దాతృత్వం కలబోసిన గొప్ప పండుగ రంజాన్ అని మత పెద్దలు తెలిపారు..ఈ సందర్బంగా జిల్లాలోని మసీదులు,ఈద్గాలు ముస్ధిం సోదరులతో కిక్కిరిపోయాయి. ప్రపంచ శాంతికోసం మత గురువు ప్రార్ధనలు చేశారు,ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అకాంక్షించారు. -విజయవాడ , మనం న్యూస్





## ఎన్టీఆర్ జిల్లాలో రైజ్ కేంద్రానికి

# నీతి ఆయోగ్ గుర్తింపు

**రూ.1.55 కోట్ల ఆర్థిక మద్దతు**

**మహిళల సాధికారతకు దోహదం**




3 లో

- ఇబ్రహీంపట్నం, మనం న్యూస్

## అధికారంగా మొదలైన గ్రామ
# రెవిన్యూ భూమల సవరణలు



వీరులపాడు,మార్చి21(మనంన్యూస్): శుక్రవారం వీరులపాడు మండలం లోని వెల్లంకి గ్రామము లో కొద్దీ రోజుల క్రితం రీసెర్వే చేయబడిన గ్రామం లో రెవిన్యూ భూముల రైతులకు సవరణ ల కోసం అవకాశం కలిపించిన్నారు. రైతులు ఒక్కఒకరిని పిలిపించి వారి దగ్గర ఉన్నపత్రాలు, రెవిన్యూ రికార్డులు పరిశీలించి సవరణ ప్రక్రియలు ఈ రోజు నుంచి మొదలు పెట్టారు. ఈ కార్యాక్రమలో రెవిన్యూ ఆఫీసర్ టీ. కోటేశ్వరరావు, మల్లికార్జున రావు హాజర య్యారు. రైతు లు ఏమైనా సమస్యలు ఉంటే మా ద్రుష్టి కీ తీసుకోని వచ్చిన వెడలా వాటిని పరిష్కరించి త్వరలో పాసుబుక్ లు పంపిణి జరుగుతుంది అని కోటేశ్వరరావు తెలియ పరిచ్చినారు. తప్పులు సవరించుకోవడానికి ఇది మంచి అవకోసం అని రైతులు తెలిపారు.

# వెల్లంకి స్మశాన వాటికకు బోరు వేల్పూరి రాము ఉదారత

వీరులపాడు మార్చి 21, మనం న్యూస్: వీరులపాడు మండలం లోని వెల్లంకి గ్రామంలో వేల్పూరి రాము తన కుమారుడు దివంగత వేల్పూరి ధనవంతు వెంకట్ జ్ఞాపకార్థం అరుదైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, స్థానిక నూతన హిందూ స్మశాన వాటికలో నీటి సౌకర్యం కోసం సుమారు 60,000 రూపాయల వ్యయంతో బోరు బావిని తవ్వించి, దానికి సంబంధించిన మోటార్ను కూడా అమరుస్తున్నారు. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ సౌకర్యాలను గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వేల్పూరి రాము మాట్లాడుతూ.. తన కుమారుడు భౌతికంగా దూరమైనా, అతని జ్ఞాపకాలు పదికాలాల పాటు నిలిచి ఉండాలనే ఉద్దేశంతో ఈ వితరణ చేసినట్లు తెలిపారు. స్మశాన వాటికకు వచ్చే ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా ఈ బోర్ ఉపయోగపడుతుందని ఆయన ఆకాంక్షించారు. రాము చేసిన ఈ సామాజిక సేవను మరియు గతం లో ఈ భూమి. 0.50 ఎకరాలు పాతకోట పుల్లారెడ్డి కుమార్తె పాతకోట లక్ష్మి దానం చేసినట్లు గ్రామ



పెద్దలువేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు మరియు ప్రముఖులు గుర్తు చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

# కంచికచర్ల మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



- ఈద్గా ప్రార్ధనలో పాల్గొన్న ముస్లిం సోదరులు
- మత సామరస్యానికి ప్రతీక రంజాన్

కంచికచర్ల,మార్చి 21(మనం న్యూస్): పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో ఉదయాన్నే మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.వేడుకలను శనివారం కంచికచర్ల మండలంలోని పెండ్యాల , మొగులూరు., పరిటాల , గనిఆత్కూర్, కంచికచర్ల తదితర గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా (ఇమామ్ )ఈద్గా ప్రార్ధన మత గురువులు ఈద్గా ప్రార్ధన ( నమాజ్ ) ప్రారంభించి అల్లాహ్ గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు పవిత్రమైనవని ఆయన బోధించిన మార్గంలో నడవడం శాంతి, మతసామరస్యం, ఎదుటి వారిపై ప్రేమాప్యాయతలు చూపటమే ఇస్లాం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం మానవాళికి మార్గదర్శిగా నిలుస్తుందని రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జరుపుకొని సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రార్ధన అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలో ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీ గోవిందమాల
# భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్, మార్చి 21(మనం న్యూస్): శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతసానికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపవాస దీక్షలు



వీరులపాడు మార్చి 21, మనం న్యూస్: రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముగిసాయి. శుక్రవారం రోజు నెలవంక కనిపించిది. దింతో వీరులపాడు మండలం అంతా ముస్లింలు శనివారం రంజాన్ పండుగ జరుపుకొన్నారు. ముస్లిం సోదరులు ఒకరిని ఒకరిని అద్దుకొని ఈదు ముబారక్ చెప్పుకున్నారు. ముస్లిం సోదరులు అత్తయ్యంత పవిత్రముగా భావించే పండుగ రంజాన్ కాబట్టి అన్ని మసీదులలో అలంకరణ చేసి పారద్దానాలు చేసినారు. ముస్లిం సోదరలకు దగ్గరగా ఉండే హిందూ సోదరులు కూడా వీరికి ఈదు ముబారక్ చెప్పి సంతోషం వ్యక్త పరచి మిఠాయులు పంచుకున్నారు.

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలో
# పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, మార్చి 21 (మనం న్యూస్): రంజాన్ పండుగ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జగ్గయ్యపేటలో వైభవంగా రంజాన్ వేడుకలు

- ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్యపేట మార్చి 21 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలో రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్ధనలలో వేల మంది ముస్లిం సోదరులు పాల్గొని అల్లాహ్ కృప కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనం అన్నారు. మన జగ్గయ్యపేట ఎప్పుడూ మతసామరస్యానికి చిరునామాగా నిలుస్తుందని. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవిస్తూనే, పక్క మతాల పట్ల గౌరవం కలిగి ఉండాలనీ అప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని. ఈద్గా అభివృద్ధి కోసం మేము చేసిన చిన్న ప్రయత్నాన్ని గుర్తించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు. అందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి ఉండాలనేదే ఈ పండుగ ఇచ్చే గొప్ప సందేశం అన్నారు. ఈరోజు ఇక్కడ వేలాది మంది సోదరులను చూడటం సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వం మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. బ్యాంకింగ్ మరియు ఇతర ప్రభుత్వ సద్వినియోగం చేసుకొని ముస్లిం సోదరులు మరింత ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మైనార్టీ సోదరులకు ఎటువంటి'ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మనీసోదరభావంతో అందరూ కలిసి పండుగ జరుపుకోవడం చూస్తుంటే గర్వంగా ఉంది అన్నారు. మన పట్టణ అభివృద్ధిలో మీ అందరి భాగస్వామ్యం వెలకట్టలేనిదని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం లో జగ్గయ్యపేట అభివృద్ధి లో మీ భాగస్వామ్యం ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించారు. ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనంముస్లిం మత గురువుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### హజ్ యాత్ర సబ్సిడీ

పేద ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లేందుకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోందిదుల్హన్ పథకంముస్లిం యువతుల వివాహాలకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం నిరంతరం అందుతోంది. తాజా విడుదలైన నిధులను వివరిస్తూరాష్ట్రవ్యాప్తంగా ఉన్న హమామ్ ల మరమ్మతులు మరియు నిర్వహణ



కోసం ప్రభుత్వం ఇటీవలే నిధులను విడుదల చేసింది. ఇది మైనార్టీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈద్గా కమిటీ సభ్యులు, మసీద్ కమిటీ సభ్యులు మరియు నూతన మైనార్టీ సంఘ కార్యవర్గం ప్రత్యేకంగా ఈద్గా మైదానంలో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు (చప్టా నిర్మాణం, ప్రహరీ గోడ, నీటి సౌకర్యం మొదలైనవి) పూర్తి చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ,యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు కి,మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పట్టణ ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంటను మద్దతు ధరకి ఇవ్వాలి



- కొనుగోలు కేంద్రాల ప్రారంభించి కొనుగోలు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ

**తాడేపల్లి రూరల్,మార్చి, 20,మనం న్యూస్‌:** మొక్కజొన్న పంటను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతుల వద్ద నుండి కొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం కొలనుకొండ జాతీయ రహదారి వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పండించిన రైతులు సరైన మద్దతు రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో రైతాంగం వద్ద మొక్కజొన్న పంటను తక్కువ ధరకు కొనేందుకు ప్రైవేట్ వ్యాపారస్తులు చూస్తున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, క్వింటా 2400 రూపాయలకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, నాయకులు బలరాం, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఎం నాగమల్లేశ్వరరావు, పంచకర్ల రంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రప్రసాద్



**ఉయ్యూరు, మార్చి 21 (మనం న్యూస్)‌:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఉయ్యూరు లోని పెద్ద మసీదు సెంటర్ లోని ఎస్కే బుడ అండ్ సన్స్ టైర్ ల షాప్ ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ నెల రోజులు రంజాన్ మాస ఉపవాసాలు పూర్తిచేసుకుని రంజాన్ పండుగ చేసుకుంటున్న శుభ సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, అల్లాహ్ దయవల్ల అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో వికృతి రాజా, షేక్ భాషి, తెలుగు యువత నాయకుడు కరీం బెగ్, జబి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ గుర్తింపు

- రూ.1.55 కోట్ల ఆర్థిక మద్దతు
- మహిళల సాధికారతకు దోహదం
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ




**ఇబ్రహీంపట్నం, మార్చి 21(మనం న్యూస్):** జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రూరల్ ఇన్నోవేషన్స్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సెంటర్ (రైజ్) కు నీతి ఆయోగ్ గుర్తింపు లభించింది. ఈ కేంద్ర అభివృద్ధికి రూ.1.55 కోట్ల ఆర్థిక మద్దతు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు రూపొందించిన ఈ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు రావడం విశేషమన్నారు. ఈ నిధులతో ఇబ్రహీంపట్నం బ్లాక్లో ఏఐ ఆధారిత నైపుణ్య సర్వేలు, శిక్షణ కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే వెయ్యిమందికి పైగా మహిళలకు ఏఐ, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్స్, కార్ డ్రైవింగ్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్ ఫిక్సింగ్ వంటి విభిన్న రంగాల్లో శిక్షణ అందించామని చెప్పారు. రైజ్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 300కు పైగా కుటుంబాలు స్వయం ఉపాధి యూనిట్లు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదిగినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ప్రతి వారం వర్క్షాప్లు, ప్రతి నెల జాబ్ మేళాలు నిర్వహిస్తూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ, రైజ్ కేంద్ర సేవలను వి నియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆసక్తి గల వారు 70753 85588 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఎంపీడీవో డి. శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాస్, రైజ్ మేనేజర్ బి. తేజస్విని పాల్గొన్నారు.

## రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్‌గా

# జంగాల వెంకటేష్



**తాడేపల్లి,మార్చి, 21(మనం న్యూస్)‌:** మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి ఉండవల్లికి చెందిన జంగాల వెంకటేష్ కు రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ నియమించారు.శనివారం నేపాల్ లోని ఖట్మానాడులో జరిగిన పిన్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో జంగాల వెంకటేష్ ను రోటరీ అసిస్టెంట్ గవర్నర్ నియమించారు. రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి,తెనాలి,రేపల్లె రూరల్, అమరావతి రాజధాని నగరం,ఆంధ్ర ప్యారిస్ తెనాలి కి సంబంధించిన క్లబ్ లకు అసిస్టెంట్ గవర్నర్ నియమించారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని రోటరీ క్లబ్ తాడేపల్లి ప్రతినిధులు పలువురు రాజకీయ ప్రముఖులు జంగాల వెంకటేష్ కు అభినందనలు తెలియజేశారు.

# వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ,మార్చి,21,మనం న్యూస్‌:** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 వార్డులలో వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఒక కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారని, శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన జంతు ప్రేమికులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నగర పౌరులు, అలా ఈ నలుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి వార్డులో నలుగురితో కూడిన ఈ కమిటీ వీధి కుక్కల సమస్యల నియంత్రణ కు పని చేస్తుందని అన్నారు. ఆ వార్డులో వీధి కుక్కలకు సంబంధించిన సమస్యలను ఈ కమిటీలు పరిష్కరించేటట్టు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.నగర ప్రజలు వీధి కుక్కల సంబంధిత ఎటువంటి సమస్యలైనా ఈ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని , ఈ కమిటీ సభ్యులు ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని కమిషనర్ అన్నారు.



## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు

# శుభాకాంక్షలు తెలిపిన జోగి రమేష్

**ఇబ్రహీంపట్నం, మార్చి 21( మనం న్యూస్) :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ మాజీ మంత్రి జోగి రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెస్ట్ ఇబ్రహీంపట్నం మజీద్లో ఆయన పాల్గొని, స్థానిక ముస్లింలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు నిర్వహించి అల్లాహ్కు ప్రత్యేక ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని, సేవా భావం మరియు మత సామరస్యానికి చక్కటి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాణ్యమైన ఆహారం అందించండి



- **అన్నా క్యాంటీన్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**విజయవాడ,మార్చి,21,(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శనివారం రాత్రి విజయవాడలోని విద్యాధరపురం అన్నా క్యాంటీన్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంటీన్కు వచ్చిన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, క్యాంటీన్ సమయపాలన, ఆహార నాణ్యత, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం టోకెన్ కౌంటర్, ఆహార వడ్డింపు కేంద్రం, డైనింగ్ ప్రాంగణం, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే వ్యవస్థను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని సిబ్బందిని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని సమయానికి అందించాలని స్పష్టం చేశారు.



# రాష్ట్రంలో పాల నాణ్యతను కాపాడేందుకు పాడి ఉత్పత్తిదారులు, విక్రయదారులకు ఎఫ్ఎస్ఎస్ ఎఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



- **పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు**

**విజయవాడ,మార్చి,21,(మనం ప్రతినిధి):** రాష్ట్రంలో పాల కల్తీని అరికట్టడానికి, వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించడానికి పాల వ్యాపారంలో ఉన్న వారందరూ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఎఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) గుర్తింపు పొందాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల సహకార సంఘాల సభ్యులు కాని పాల ఉత్పత్తి దారులు, విక్రయదారులు ఎవరైనా సరే, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ముందు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఎఫ్ఎస్ఎస్ఎఐ )లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండటం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఇటీవల వెలుగు చూసిన పాల కల్తీ ఘటనల దృష్ట్యా, పాలు,పాల ఉప-ఉత్పత్తుల సేకరణ, నిల్వ మరియు విక్రయాల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, విక్రయదారుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేస్తారన్నారు.

నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించామన్నారు. పాలు,ఇతర పాల ఉత్పత్తుల విక్రయాల్లో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించని పక్షంలో, తక్షణమే సమీపంలోని ఆహార భద్రతా అధికారికి ఫిర్యాదు చేయాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఆ ప్రకటనలో కోరారు.

# అన్నదాతలకు కలెక్టర్ భరోసా..



- **పంట నష్టానికి పరిహారం ద్వారా ప్రభుత్వం భరోసా**
- **కొనుగోలు కేంద్రాల ద్వారా కూడా మద్దతుకు చర్యలు**
- **జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన**

(విజయవాడ, మనం బ్యూరో ): అకాల వర్షాలు, గాలులు కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని.. జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం ద్వారా అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ భరోసా కల్పించారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సందర్శించి నష్టం వాటిల్లిన పంటలను పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. గంపలగూడెం మండలంలోని తునికిపాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఇక్కడ దాదాపు 116 హెక్టార్లలో ఈ పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనావేసినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. పంట సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మేడూరులో ఎనీటైమ్ మనీ (ఏటీఎం) విధానంలో పండిస్తున్న పంటలను పరిశీలించారు. రైతులకు ఏడాదిపాటు ఎప్పుడూ ఏదో ఒక రూపంలో పంటల ద్వారా ఆదాయం వచ్చే ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. దీనివల్ల పంటల వైవిధ్యంతో పాటు ఆదాయ స్థిరత్వం పెరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 50 సెంట్ల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో సాగుచేస్తున్న వరిపంటను కూడా పరిశీలించి సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులు, దిగుబడి పరిస్థితులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి దోహదపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వినగడప వద్ద కట్లేరుపై ఉన్న వంతెనను పరిశీలించారు. ఎ.కొండూరు మండలం చైతన్య నగర్ సమీపంలో ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డును రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ తదితరులతో సందర్శించారు. కంచికచర్ల మండలంలోని కీసర వద్ద అరటి తోటను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వివిధ పంటలకు సంబంధించి పారదర్శకంగా, జవాబుదారీతనంతో పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని.. తుది నివేదికల ఆధారంగా పరిహారం అందుతుందని, అన్నదాతలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చొరవచూపనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెసర, కంది వంటి పంటలకు కూడా మద్దతు ధర లభించేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, గంపలగూడెం వ్యవసాయ అధికారి వి.హరీష్, రైతు సమాఖ్యల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- **కేడీసీసీ చైర్మన్ నెట్టేం రఘురామ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**చందర్లపాడు,మార్చి, 21,(మనం న్యూస్):** కోనయాపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి, వ్యవసాయ బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తూ రూ.1 కోటి 30 లక్షల రుణ పంపిణీ చెక్కులను ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టేం రఘురామ్ గారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా ప్రతిబింబించింది. పంటల సాగు, ఎరువులు, విత్తనాలు మరియు ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఈ రుణాలు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు. కేడీసీసీ చైర్మన్ నెట్టేం రఘురామ్ మాట్లాడుతూ సహకార రంగం రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. తక్కువ వడ్డీపై రుణాలు అందించడం ద్వారా రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని, సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి రైతు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడం ద్వారా వారి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రుణ చెక్కులు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, సమయానికి అందిన ఈ సహాయం పంటల సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కేడీసీసీ చైర్మన్ నెట్టేం రఘురామ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్కాపుడి వెంకట్రావమ్మ, ఎంపీటీసీ గుత్తికొండ కల్పన, సహకార సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, రైతు నేతలు, కూటమి నాయకులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో చక్రపాణి విజయ కుమార్ ముందడుగు





## మిత్రుల సమక్షంలో ఘనంగా జరిగిన జన్మదిన వేడుకలు

హనుమాన్ జంక్షన్: మార్చి 21 ( మనం న్యూస్ ): శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న ఈ రోజుల్లో ఏ ఐ టెక్నాలజీ సొంతం చేసుకున్న చక్రపాణి విజయకుమార్ అభినందనీయుడని సీనియర్ జర్నలిస్ట్,లయన్ తాడి రంగారావు అన్నారు. హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్,వైష్టవి స్టూడియో అధినేత చక్రపాణి విజయకుమార్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి హనుమాన్ జంక్షన్ లో మిత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాడి రంగారావు మాట్లాడుతూ విజయకుమార్ ప్రస్తుతం ట్రెండ్ లో ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటెలిగ్జెన్సీ ( ఏ ఐ ) తో దూసుకుపోతూ భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణరావు, గంటా శ్రీనివాస్,అంబళ్ళ వెంకట రంగారావు,మోగంటి వేంకటేశ్వరరావు ( కొంద ) వేల్పూరి రంగబాబు, గార్లపాటి రాజేశ్వరరావు,తవ్వా సురేష్ ,పింగళి జోజిబాబు కోలపల్లి మల్లేశ్వరరావు,,కొప్పుల మహేష్, వీర్ల జోజిబాబు,వల్లభనేని ప్రభాకరరావు, దాసరి కళ్యాణ్,లక్కపాముల అమృత రాజు తదితరులు పాల్గొన్నారు.

### మంగళగిరి తాడేపల్లిలో 'నక్ష' భూ సర్వే

# వేగవంతం కొత్త ప్రాంతాల్లో ప్రారంభం

మంగళగిరి, మార్చి 21,మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నక్ష' (గ్రాఅఓఖిఏఅ) పైలట్ ప్రాజెక్టు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ (ఖీఇ) పరిధిలో ముమ్మరంగా సాగుతోంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికారడ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రామ్ కింద పట్టణ భూ రికార్డులను ఆధునీకరించడమే లక్ష్యంగా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొప్పురావూరు కాలనీ, ఆంధ్రరత్న కట్ట సచివాలయాల పరిధిలో పైలట్ సర్వే దాదాపు పూర్తి కావచ్చింది.

ఈ నేపథ్యంలో, కమిషనర్ ఆలిం భాష ఆదేశాల మేరకు వచ్చే సోమవారం (మార్చి 23) నుండి కొత్తపేట, గండాలయపేట, ద్వారకానగర్ మరియు ఇందిరా నగర్ సచివాలయాల పరిధిలో నక్ష సర్వే ప్రారంభం కానుంది. ఈ సర్వే ప్రక్రియను వచ్చే రెండు నెలల్లోగా త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇల్లు మరియు ఆస్తిని అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా శాస్త్రీయంగా సర్వే చేస్తారు. అనంతరం యజమానులకు ఖఖకోడ్ మరియు విశిష్ట సంఖ్యతో కూడిన 'ప్రాపర్టీ కార్డు'ను పూర్తి ఉచితంగా అందజేస్తారు. దీనివల్ల ఖచ్చితమైన కొలతలతో కూడిన రికార్డులు రూపొందడమే కాకుండా, భూ వివాదాలు మరియు మోసపూరిత లావాదేవీలకు అడ్డుకట్ట పడుతుంది. రిజిస్ట్రేషన్ మరియు రెవెన్యూ కార్యాలయాలకు భౌతికంగా వెళ్లాల్సిన అవసరం లేకుండా పారదర్శకమైన సేవలు అందుతాయి.

వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు మరియు విలేజ్ సర్వేయర్లతో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఆస్తి యజమానులు స్వయంగా హాజరై తమ భూ హద్దులను చూపించడంతో పాటు, యాజమాన్య హక్కు పత్రాలు మరియు ఇంటి పన్ను రశీదులను సర్వే బృందాలకు అందజేయాలని కోరారు.

# మంగళగిరిలో లాడ్జీలు, హోటళ్లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు



మంగళగిరి,మార్చి, 21,(మనం న్యూస్) : మంగళగిరి రూరల్ మండల పరిధిలోని పలు లాడ్జీలు, రెసిడెన్షియల్ హోటల్ గదుల్లో శనివారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళగిరి డీఎస్పీ సిహెచ్. మురళీకృష్ణ, సీఐ బ్రహ్మం ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న లాడ్జీలు, హోటళ్లను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, అక్కడ బస చేస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హోటళ్ల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ లాడ్జీల్లో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేకాట, మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు అనుమతి ఇవ్వరాదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా హోటల్ లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని యాజమాన్యాలకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

# జీజీహెచ్ లో కార్పొరేట్ వైద్యం

- జీజీహెచ్లో కలెక్టర్ లక్ష్మీశ తనిఖీలు
- వైద్యసేవలతో పాటు యూత్ టైం బ్యాంకు సేవల పరిశీలన



(విజయవాడ,బ్యూరో): ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ శనివారం విజయవాడలోని న్యూ జీజీహెచ్ను సందర్శించి ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలను ఈరోజు పరిశీలించారు. ఈరోజు యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా నలంద డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ 31 మంది వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు ఆసుపత్రికి వచ్చిన రోగులకు సేవలు అందించారు. ఆసుపత్రిలోని ఓపీడీ కౌంటర్, క్యాజువాలిటీ వార్డు, ఫార్మసీ, ఎక్స్రే, జనరల్ సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, న్యూరో వార్డ్, మెయిన్ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్యసేవ తదితర ప్రాంతాల్లో టైం బ్యాంక్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా సేవలు అందించగా కలెక్టర్ లక్ష్మీశ సంతృప్తి వ్యక్తం చేశారు. యూత్ టైం బ్యాంక్ మొబైల్ యాప్ను పరిశీలించి వాలంటీర్, రోగి వివరాలు టైం బ్యాంకులో నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు అయిన వాలంటీర్లను కలెక్టర్ లక్ష్మీశ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, నలంద కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కనకరాజు, ఆసుపత్రి అధికారులు, వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో..ఆర్థిక చేయూత

- రైజ్ ఆధ్వర్యంలో నేటివ్ అరకు కాఫీ వర్క్షాప్
- ఎస్హెచ్జీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన
- మహిళల సాధికారతకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రోత్సాహం

విజయవాడ రూరల్,మార్చి,21,(మనం న్యూస్): విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి డీఆర్డీఏ కార్యాలయంలో రైజ్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నేటివ్ అరకు కాఫీపై




ప్రత్యేక వర్క్షాప్ నిర్వహించారు. గ్రామీణ మహిళలలో స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, ఆర్థికంగా స్వావలంబన దిశగా ముందుకు నడిపించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో 102 మంది స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జీ) మహిళలు పాల్గొనగా.. నేటివ్ అరకు కాఫీ సంస్థ సీఈవో రామ్ కుమార్ వర్మ ప్రస్తుతం కాఫీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలపై సమగ్రంగా వివరించారు. అరకు ప్రాంతానికి చెందిన కాఫీ ప్రత్యేకతలు, సహజ పద్ధతుల్లో సాగు, నాణ్యమైన గింజల ఎంపిక, ప్రాసెసింగ్ విధానాలతో పాటు పలు సాంకేతిక అంశాలను వివరించారు. అదేవిధంగా విలువ ఆధారిత కాఫీ ఉత్పత్తుల తయారీ విధానాలపై అవగాహన కల్పించారు. మార్కెటింగ్ పరంగా స్థానిక మార్కెట్లు, బ్రాండింగ్, ప్యాకేజింగ్ ప్రాధాన్యత, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు



ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త రంగాలలో నైపుణ్యాలను సంపాదించి, స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. రైజ్ కేంద్రం ద్వారా మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించే కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్లో సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యాయత్నం

మంగళగిరి,మార్చి,21,మనం న్యూస్ : మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన జోన్న లక్ష్మీ తిరుపతమ్మ (35) తన ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవిస్తూ, గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఎయిమ్స్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తోంది. మాజీ సైనికోద్యోగి భార్య అయిన ఆమె, తన విధి నిర్వహణలో ఎదురవుతున్న మానసిక వేధింపుల కారణంగా ఈ తీవ్ర నిర్ణయం తీసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయవాడ ప్రసాదంపాడుకు చెందిన నూతక్కి వెంకట మోహనాచారి (65) అదే సంస్థలో సెక్యూరిటీ ఫీల్ ఆఫీసర్గా పనిచేస్తూ, గత ఆరు నెలలుగా ఆమెను తీవ్రంగా వేధిస్తున్నట్లు సమాచారం. అర్ధరాత్రి సమయాల్లో ఫోన్ కాల్స్ చేయడం, వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తూ అసభ్యంగా మాట్లాడటమే కాకుండా, ఆమె వ్యక్తిత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నాడనీ... ఈ వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురైన తిరుపతమ్మ, ఎయిమ్స్ ఆసుపత్రిలోని సెక్యూరిటీ కార్యాలయంలోనే 'ఆల్ అవుట్' ద్రవ్యాన్ని తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు బాధితురాలి నుంచి వాంగ్మూలాన్ని సేకరించారు. దీని ఆధారంగా నిందితుడు మోహనాచారిపై ఇట్రూౌ 109/2026 కింద భారత న్యాయ సంహిత (అూఖి) సెక్షన్ల 78(1)(జీ), 79, 75(1) ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని మంగళగిరి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



**నందిగామ,మార్చి21,(మనం న్యూస్)ః** ప్రేమతత్వానికి, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగని మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. నందిగామ పెద్ద మసీదులోని దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసిన మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. నందిగామ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అశోక్ నగర్ లో గల ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక నమాజులో పాల్గొన్న ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు రంజాన్ శుభాకాంక్షలు చెబుతూ... ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని వారికి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం మనిషికి ఒక క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన దైవ భక్తి పారాయణతో కూడుకున్న జీవన విధానాన్ని అలవాటు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రంజాన్ పండుగ మనిషిని ఒక ఉన్నత మానవీయ విలువలు కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దటమే కాకుండా.. సమాజంలో శాంతి, సమానత్వం, సామరస్యం, సోదర భావాలకు పునాది వేస్తుందని వివరించారు. ప్రేమ తత్వాన్ని, దాతృత్వాన్ని పెంపొందించడమే పవిత్ర రంజాన్ పర్వదిన పరమార్ధమని కొనియాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాసం పేదల ఆకలి బాధలు అర్థమవుతాయని, తద్వారా సంపన్నులకు సైతం పేదవారిని ఆదుకోవాలనే ఆలోచన కలుగుతుందని వివరించారు. అనంతరం నందిగామ జామా(పెద్ద) మసీదు లోని దర్గాలలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గా వద్ద వెల్లువిరిసిన మత సామరస్యం

- **నందిగామలో ఘనంగా రంజాన్ సంబరాలు..**
- **మైనారిటీల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ,మార్చి,21(మనం న్యూస్)ః పవిత్ర రంజాన్ నెల ముగింపును పురస్కరించుకుని నందిగామ పట్టణం అశోక్నగర్లోని ఈద్గా ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులను ఆప్యాయంగా అభివాదం చేశారు. ప్రతి కుటుంబానికీ ఈద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సహనం, సౌహార్దం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఐక్యంగా జీవించడం భారతీయ సంస్క ృతి గొప్పతనమని అన్నారు. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనారిటీలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నామని వివరించారు. అదనంగా మైనారిటీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గృహ నిర్మాణం, ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, మైనారిటీల సమగ్రాభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈద్ పండుగ ప్రేమ, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు సుఖశాంతులతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్, నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు,కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. నందిగామలో ఈద్ సంబరాలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగాయి.









# మహిళల ఆస్తి హక్కులపై అన్యాయం అంగీకరించం



- **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**
- **జగన్ కుటుంబ వ్యవహారం కాదిది**
- **మహిళల గౌరవం-ఆస్తి హక్కుల సమస్య అని విమర్శలు**
- **డాక్టర్ సునీతకు మహిళా లోకం,**
- **ప్రజాస్వామ్య వాదులు అండగా నిలవాలని పిలుపు..**

నందిగామ,మార్చి, 21,మనం న్యూస్)ః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం వారి కార్యాలయంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, మహిళల ఆస్తి హక్కులు, గౌరవం, భద్రతలకు సంబంధించిన ప్రధాన అంశమని ఆమె పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని భారీ స్థాయిలో ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్, చట్ట ప్రకారం తన తల్లి, చెల్లికి రావలసిన హక్కులను ఎందుకు కల్పించడంలేదని తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. తమ ఆస్తి హక్కులకు రక్షణ ఉండాలంటే మహిళా లోకం జగన్ను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిని, చెల్లిని గౌరవించే భారతీయ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆమె పేర్కొన్నారు.

జగన్ను ధనపిశాచం ఆవహించిందని, ఆ ధన దాహమే ఆయన రాజకీయ వైఖరిని, ప్రజల పట్ల ప్రవర్తనను ప్రభావితం చేస్తోందని విమర్శించారు. అటువంటి ధన దురాశకు లోనైన నాయకుడికి రాజకీయాల్లో కొనసాగేందుకు అర్హత ఉందా లేదా అన్నది ప్రజలే ఆలోచించాలని ఆమె అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా, వ్యక్తిగత కేసులు, అక్రమ ఆస్తుల పరిరక్షణ కోసం వినియోగించుకున్న చరిత్ర జగన్దేనని ఆరోపించారు. 2004 సంవత్సరంలో తన ఆస్తులు రూ.1.74 కోట్లు మాత్రమేనని జగన్ ఆదాయపు పన్ను శాఖకు వెల్లడించారని, అనంతరం తక్కువ కాలంలోనే లక్షల కోట్ల ఆస్తులకు అధిపతిగా ఎలా మారారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని తంగిరాల సౌమ్య అన్నారు. తండ్రి అధికారాన్ని ఆసరాగా చేసుకుని వేల కోట్ల అక్రమార్జన జరిగిందనే అంశంపై సీబీఐ కూడా కోర్టులో ఛార్జీట్లు దాఖలు చేసిందని ఆమె గుర్తుచేశారు. తన పాలనలో భూమి, ఇసుక, మద్యం, గనులు, గంజాయి, డ్రగ్స్ మాఫియాల ద్వారా రాష్ట్రాన్ని దోపిడీ పాలన వైపు నెట్టారని ఆరోపించారు.మద్యం వ్యవహారాలపై కూడా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క మద్యం కుంభకోణంలోనే వేల కోట్ల అక్రమార్జన జరిగిందని, విషపూరిత మద్యం కారణంగా వేలాది కుటుంబాలు నష్టపోయాయని, అనేక మహిళల మాంగల్యాలు మంటగలిశాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధనార్జన తప్పు కాదని, అయితే ధన దాహం సమాజాన్ని అల్లకల్లోలం చేసే స్థాయికి చేరితే అది అత్యంత ప్రమాదకరమని ఆమె వ్యాఖ్యానించారు.అలాగే వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నేపథ్యంలోనూ ఆమె పలు ప్రశ్నలు లేవనెత్తారు. చెల్లికన్నా అవినాష్ రెడ్డి ఎందుకు ఎక్కువ అయ్యాడని, రక్తపు మడుగును శుభ్రం చేయించి సాక్ష్యాధారాలను ఎందుకు ధ్వంసం చేయించారని ప్రశ్నించారు. సాక్ష్యాధారాల ధ్వంసం తీవ్ర నేరమని తెలిసినా ఎందుకు మౌనం వహించారని నిలదీశారు. అవినాష్ రెడ్డిని రక్షించకపోతే తాడేపల్లి ప్యాలెస్ ఫోన్ల గుట్టు రట్టు అవుతుందనే భయమా అని ఆమె సందేహం వ్యక్తం చేశారు.

తల్లి చెబుతున్నది తప్పు, చెల్లెళ్లు చెబుతున్నది తప్పు, సీబీఐ ఛార్జీట్ తప్పు, ప్రతిపక్షాలు చెప్పేది తప్పు, చివరకు ప్రజలు ఇచ్చిన తీర్పే తప్పు అన్నట్లుగా జగన్ వ్యవహరిస్తున్నారని తంగిరాల సౌమ్య విమర్శించారు. తనవైపు వారు చెప్పేదే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం ప్రజల విజ్ఞతను అవమానించడమేనన్నారు. కుల, మత, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టి కుట్రపూరిత వాదనలతో ప్రజలను మోసం చేయడం ఎప్పటికీ సాధ్యం కాదని హెచ్చరించారు.హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా, శాంతియుత పులివెందుల కోసం డాక్టర్ సునీత ఒంటరిగా ధైర్యంగా న్యాయపోరాటం చేస్తున్నారని, ఆమెకు మహిళా లోకం, ప్రజాస్వామ్యవాదులు, న్యాయాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. బాధిత మహిళలకు అండగా నిలిచిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే ఉందని పేర్కొంటూ, రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తి హక్కులను కాపాడుకోవాలంటే నేరస్థులను చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ, మహిళల గౌరవం, చట్టపరమైన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.

# జిల్లాలో దొంగల బీభత్సం

**పెనమలూరు,మార్చి,21,(మనం న్యూస్)ః** తాడిగడపలో భారీ చోరీ జిల్లాలోని తాడిగడపలోని మేడసాని వారి వీధిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మేడసాని తాతేశ్వరరావు ఇంటిని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీగా నగదు, బంగారం దోచుకెళ్లారు. ఫంక్షన్ నిమిత్తం కుటుంబంతో కలిసి బెంగళూరుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు ఇంటి వెనుక కిటికీని కట్ చేసి లోపలికి ప్రవేశించి, అల్మారాలు పగులగొట్టి విలువైన ఆభరణాలు, నగదు అపహరించారు.

ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చేసరికి వెనుక కిటికీ కట్ చేసి ఉండటం గమనించి వెంటనే యజమానులకు సమాచారం అందించింది. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అదే వీధిలోని మేడసాని రమేష్ బాబు ఇంటిలో కూడా దొంగతనానికి ప్రయత్నించిన దుండగులు, ఇంట్లో వారు మేల్కొనడంతో గోడ దూకి పరారయ్యారు. పారిపోయే క్రమంలో సమీపంలోని తమలపాకు తోటలో గిల్టు నగలను పడవేసి వెళ్లినట్లు గుర్తించారు.ఘటన స్థలానికి క్లూస్ టీం చేరుకుని ఆధారాలను సేకరిస్తోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

# వికసిత్ భారత్ దిశగా అడుగులు..




- రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ పట్టం..
- రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతుకు ఉత్తర్వులు
- మహిళలు పారిశామికవేత్తలుగా ఎదిగేందుకు విలువైన చేయూత
- సీఎం నిత్యనూతనం-వినూత్నం నినాదానికి అనుగుణంగా అడుగులుః
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

(విజయవాడ,బ్యూరో)ః స్వర్ణాంధ్ర విజన్ 2047, వికసిత్ భారత్ సాకారం దిశగా చేస్తున్న వినూత్న ప్రయత్నాల్లో భాగంగా ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో జిల్లా యంత్రాంగంఏర్పాటు చేసిన రూరల్ ఇన్నొవేషన్స్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సెంటర్ (ఖఐఖీఉ- రైజ్) కేంద్రానికి నీతి ఆయోగ్ పట్టంకట్టిందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.




గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతుకు ఆమోదం తెలుపుతూ తాజాగా ఉత్తర్వులిచ్చినట్లు వెల్లడించారు.

రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ ఆర్థిక మద్దతుపై కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి శనివారం కలెక్టరేట్లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు గౌరవ సీఎం ఆకాంక్ష అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తికి అనుగుణంగా అడుగులు వేసి వినూత్నంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రూపొందించిన ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రైజ్ కేంద్రం ప్రణాళికపై నీతి ఆయోగ్కు సవివర నివేదిక పంపగా పరిశీలించి ఆర్థిక మద్దతుకు ప్రత్యేక కమిటీ ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ నిధులు ఇబ్రహీంపట్నం బ్లాకులో ఏఐ ఆధారిత నైపుణ్య సర్వే, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మద్దతు మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు పెద్ద చేయూత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## ఏఐ సహా విభిన్న అంశాల్లో శిక్షణ:

ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్న నిత్య నూతనం - వినూత్నం నినాదానికి అనుగుణంగా మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలను అమలు చేస్తామని, మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైజ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, ఐడియా డెస్క్, స్కిల్లింగ్ డెస్క్, ప్లేస్మెంట్ డెస్క్, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని రకాల సేవలు ఒకేచోట అందేలా రైజ్ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రంలో ఇప్పటికే వెయ్యిమందికి పైగా మహిళలకు ఏఐ, స్పోకెన్ ఇంగ్లిష్, పేపర్ క్రాఫ్ట్స్, కార్ డ్రైవింగ్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్ ఫిక్సింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ), ఏ2 ఘీ వంటి వాటిపై వర్క్షాప్లు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను, రైజ్ కార్యాచరణను సద్వినియోగం చేసుకొని 300 కుటుంబాలకు పైగా ఇప్పటికే వివిధ యూనిట్లు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదిగారన్నారు. రైజ్ కేంద్రంలో విభిన్న అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని.. ప్రతివారం వివిధ అంశాల్లో వర్క్షాప్లు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు మహిళలను క్షేత్ర పర్యటనలకు కూడా తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అలీప్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆర్టీఐహెచ్ తదితరాలతో కూడా చేతులు కలిపామన్నారు. రైజ్ కేంద్రంలో ప్రతినెలా ఎన్టీఆర్ వికాస ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజా విజయానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి, స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సెర్ప్ అధికారులు, మీడియా ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైజ్ను సద్వినియోగం చేసుకోవాలనుకునే ఔత్సాహికులు 70753 85588 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.






# దాతత్వానికి ప్రతీక

# రంజాన్



**అందరూ సంతోషంగా ఉండాలి**

**శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

**కేంద్రమంత్రి పెమ్మసానితో కలిసి ప్రత్యేక నమాజ్ ప్రార్థనల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

(గుంటూరు, మనం న్యూస్)ః రంజాన్ పండుగ పరస్పర గౌరవం, సహకారం, దాతత్వానికి ప్రతీక అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ కు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గుంటూరు నగరంలోని ఉర్దూ బాలుర హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఈద్గాలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ముస్లిం కళాశాల వద్ద కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్యేక నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. తనకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే నసీర్ ధన్యవాదాలు తెలిపారు.












మనంలో విజయవాడ, అమరావతి క్లాసిఫైడ్ కోసం సంప్రదించండి : 8688369999